
అమీర్‌పేట సత్యం టాకీస్ చౌరస్తాలో నిర్వహించిన విమోచన దినోత్సవంలో బీజేపీ నాయకులు


తెలంగాణ జాతీయ సమైక్యతా దినం సందర్భంగా తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్


అంబేడ్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అంద జేస్తున్న మాల వెలుగు సంఘం రాష్ట్ర నేత దండు లక్ష్మణ్, తులసీరాం, రాజలింగం


తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్సీ వాణిదేవి

# ఇటు.. విమోచనం

హైదరాబాద్ సిటీ/బంజారాహిల్స్/అమీర్‌పేట/వెంగళరావునగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అమీర్‌పేట సత్యం టాకీస్ చౌరస్తాలో బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యామ్‌సుందర్‌గౌడ్, కార్పొరేటర్ సరళ, ఈఎస్ఐసీ డెవలప్‌మెంట్ కమిటీ మెంబర్ శ్రీశైలంగౌడ్, డివిజన్ అధ్యక్షుడు పవన్ కుమార్, భిక్షపతిగౌడ్, కొత్తపల్లి రాజుగౌడ్ పాల్గొన్నారు. సీపీఎం జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కృష్ణకాంత్ పార్కు, మధురానగర్, యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్, ఇందిరానగర్, రహ్మత్ నగర్, శ్రీరామ్‌నగర్, మోతీనగర్, బోరబండ, సైట్-3, ఎస్పీఆర్ హిల్స్ మీదుగా కార్మికనగర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

కృష్ణకాంత్ పార్కు వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు జితిన్ ప్రసాద్, జోన్ కార్యదర్శి రాపర్తి అశోక్, టి.సాయిశేషగిరిరావు, జాకటి స్వామి, భిక్షపతి, రవీంద్ర, పాపారావు, యాదగిరి పాల్గొన్నారు.

# అటు..ప్రజాపాలన

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని సనత్‌నగర్‌లోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి(టీజీపీసీబీ) ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సభ్య కార్యదర్శి జి.రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అణచివేతకు వ్యతిరేకంగా, తెలంగాణ విమోచన కోసం పోరాడిన త్యాగధనులకు నివాళులర్పించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రజాస్వామ్య విలువలు, ఐక్యత, దేశభక్తిని చాటుతామంటూ ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు.


ఎస్పీడీసీఎల్ ప్రధానకార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన సీఎండీ ముషారఫ్ ఫరూఖీ


హెచ్ఎండీఏ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేస్తున్న కమిషనర్ సర్పరాజ్ అహ్మద్, జాయింట్ కమిషనర్ కోట శ్రీవాత్సవ


అంబేడ్కర్ వర్సిటీలో రిజిస్ట్రార్ విజయకృష్ణారెడ్డి


టీజీపీసీబీలో జెండాకు వందనం చేస్తున్న సభ్యకార్యదర్శి రవి, ఉన్నతాధికారులు


ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎండీ అశోక్‌రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్, డైరెక్టర్లు శ్రీధర్, అబ్దుల్ ఖాదర్, వినోద్ భార్గవ, సీజీఎంలు

## హ్యాండ్‌లూమ్ ఇండియా ప్రదర్శన ప్రారంభం


వస్త్ర ప్రదర్శనలో ఉత్పత్తులతో సోషలైట్ కవితా జైన్

బంజారాహిల్స్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12లోని కళింగ కల్చరల్ హాల్లో ఏర్పాటైన హ్యాండ్‌లూమ్ ఇండియా-2025 చేనేత వస్త్ర ప్రదర్శనను సోషలైట్ కవితా జైన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్‌లూమ్ వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని, నేటికీ వన్నె తగ్గలేదని, నేటితరం యువత ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు చేనేతకారులను ప్రోత్సహించాలని కోరారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేత కారులు, చేతిపని బృందాలు తమ సిల్క్ హ్యాండ్‌లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచారని తెలిపారు.

## గురుకులంలో నీటి ట్యాంక్ పనులు ప్రారంభం


భూమి పూజ చేస్తున్న డా.మాధవిలత

బోరబండ, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): బోరబండలోని తెలంగాణ గురుకుల బాలుర పాఠశాల ప్రాంగణంలో లోపాముద్ర చారిటబుల్ ట్రస్ట్, లతా మా ఫౌండేషన్ తరఫున నిర్మించనున్న నీటి ట్యాంక్ పనులకు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కొంపెల్ల మాధవిలత బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల ట్యాంక్‌ను రూ.19 లక్షలతో నిర్మించి నీటి సరఫరాకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. బాలుర కళాశాలలో గ్రంథాలయం ఏర్పాటుతోపాటు క్రీడా స్థలాన్ని కూడా ట్రస్టు తరఫున అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తమ ఫౌండేషన్ తరఫున 9, 10, 11, 12వ తరగతి విద్యార్థులకు ఐఐటీ బోధకులతో గణితంలో ఉచిత శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ బాలుర గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపిశెట్టి రమణమ్మ, మాధవిలత కూతురు లోపాముద్ర, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

వెంగళరావునగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ దేదీప్య సూచించారు. కళ్యాణ్ నగర్ వెంచర్-1లో సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఆమె వెంట మాజీ కార్పొరేటర్ శ్యామ్‌ముదిరాజ్, ఈ. నర్సింగరావు, పవన్ ముదిరాజ్, పి. బాల్‌రాజ్, కృష్ణ, యాదగిరి ఉన్నారు.

## 19న లంబాడీల ఆత్మగౌరవ సభ

పంజాగుట్ట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కావాలనే లంబాడీ జాతిపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆరోపించింది. తమ జాతిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి, జాతి ఐక్యతను చాటడానికి ఈనెల 19న చలో హైదరాబాద్ పేరుతో ఇందిరాపార్కు వద్ద లంబాడీల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని వేదిక నాయకులు ప్రకటించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రిటైర్డ్ ఐపీఎస్ డీటీ నాయక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీలు సీతారాం నాయక్, కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, వేదిక నాయకులు కరాటే రాజు నాయక్, నెహ్రూ నాయక్, శరత్ నాయక్, సంపత్ నాయక్, సంజీవ్ నాయక్‌తో కలిసి సభ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. సమావేశంలో ఆదిలాబాద్ జెడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, మోహన్ సింగ్, రవీందర్ నాయక్, సుబ్బు, రాంబల్ నాయక్ పాల్గొన్నారు.


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న అర్చక సేవా సంఘం ప్రతినిధులు

## బ్రాహ్మణులకు అపరకర్మ భవనం నిర్మించాలి

బంజారాహిల్స్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బ్రాహ్మణులకు అపరకర్మ భవనం, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అఖిల భారత బ్రాహ్మణ అర్చక సేవా సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంత్రుల నివాసాల్లో బుధవారం నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి సంఘం అధ్యక్షుడు రాహుల్ దేశ్‌పాండే, కులకర్ణి నిఖిల్, గణేశ్ వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రాహ్మణుల ఓట్లు అడుగుతున్న రాజకీయ పార్టీలు వారి సంక్షేమం కోసం కృషి చేయడంలో విఫలమవుతున్నాయని ఆరోపించారు.


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఈవో శ్రీనివాస్‌శర్మ, ట్రస్టు బోర్డు చైర్మన్ అర్జున్‌యాదవ్, సభ్యులు, అర్చకులు

## 24వ తేదీ నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

బంజారాహిల్స్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ శ్రీ వెంకటేశ్వర భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీ నుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు, 24 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ ఈవో శ్రీనివాస్‌శర్మ, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు సిపిరి అర్జున్‌యాదవ్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తరహాలో శ్రీవారికి ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం సేవలు నిర్వహించడంతోపాటు ఈనెల 29న తిరుకల్యాణోత్సవం జరపనున్నట్టు చెప్పారు. అక్టోబరు 2న దసరాను పురస్కరించుకొని రావణ దహనం చేయనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, అర్చకులు మురళీధర్‌శర్మ, శ్రీనివాసశర్మ, శేషశర్మ తదితరులు పాల్గొన్నారు.

### ఆలిండియా తల్ సైనిక్ క్యాంపులో
## సైఫాబాద్ కేడెట్ల ప్రతిభ


నీలేష్ దాస్, అంజలి

ఖైరతాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎన్‌సీసీ క్యాంపుల్లో ప్రతిష్ఠాత్మకంగా భావించే తల్ సైనిక్ క్యాంపులో స్థానం దొరకడమే గొప్పగా ఉండగా అందులో పాల్గొని మన రాష్ట్రానికి పతకాలు సాధించారు సైఫాబాద్ పీజీ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు. కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థులు నీలేష్ దాస్ మ్యాప్ రీడింగ్ విభాగంలోనూ, అంజలి ఫైరింగ్ విభాగాల్లోనూ పతకాలు సాధించారు. ఈనెల 1 నుంచి 12వ తేదీ వరకు జరిగిన క్యాంపులో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని బుధవారం కళాశాలకు చేరుకున్న ఇద్దరిని తెలంగాణ, ఏపీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ నర్సింగ్ శైలని, 3వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ శరత్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శైలజ, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ పల్లాటి నరేష్ అభినందించారు.


బహుమతులతో పాటు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న ఓయూ ప్రొఫెసర్ రాజేష్ కుమార్, రఘువీర్ తదితరులు

## ఓయూ పరిధిలోని విద్యార్థులకు క్యారమ్స్ పోటీలు

ఖైరతాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఐఐఎంసీ కళాశాల, ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అంతర్ కళాశాలల క్యారమ్స్ పోటీలు లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాలలో జరిగాయి. రెండు రోజులుగా జరిగిన ఈ పోటీల్లో భవన్స్ కళాశాల సైనిక్‌పురి, కాచిగుడ బద్రుక కళాశాల, బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల, ఎంజేబీపీ డిగ్రీ కళాశాల, మెదక్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఓయూ పరిధిలోని 22 కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు ఓయూ ప్రొఫెసర్ రాజేష్ కుమార్, ఐఐఎంసీ కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధి బాధ్యత నాదే

- రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

బోరబండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. రహ్మత్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీల్లో రూ.4.62 కోట్ల వ్యయంతో చేపట్టనున్న తాగునీరు, డ్రైనేజీ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రహ్మత్ నగర్ కూడలిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. పేదలు అధికంగా నివసించే ప్రాంతాల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా పనులు నిలిచిపోతే సొంత డబ్బులతో పూర్తి చేయిస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ ఎం.అంజన్ కుమార్ యాదవ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మల్‌రెడ్డి రాంరెడ్డి, ఒబేదుల్లా కొత్వాల్, పటేల్ రమేష్‌రెడ్డి, జైపాల్, రహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, వి.నవీన్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రాణి రాథోడ్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బి.భవానీశంకర్, సీనియర్ నాయకుడు గ్యార నాగరాజు, వివిధ బస్తీల నాయకులు పాల్గొన్నారు.


రహ్మత్ నగర్‌లో తాగునీరు, డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

# ప్రభుత్వ పాఠశాల కోసం స్థలం కేటాయింపు

- మేయర్ కృషితో రూ.4 కోట్ల స్థలం పదిలం


పాఠశాల స్థలం పత్రాలను స్థానికులకు అందజేస్తున్న మేయర్ విజయలక్ష్మి

బంజారాహిల్స్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ శ్రీరాంనగర్‌కాలనీలో ప్రభుత్వ పాఠశాల నిర్మించాలని చాలాకాలంగా డిమాండ్ ఉంది. ప్రభుత్వ స్థలం లేకపోవడంతో స్థానిక విద్యార్థులు మరో చోటకు వెళ్లి చదువుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే కబ్జాదారుల చేతిలోని రూ.4 కోట్ల విలువ చేసే 250 గజాల ప్రభుత్వ స్థలం గురించి తెలిసింది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకొని స్థలాన్ని కాపాడడమే కాకుండా దానిని రెవెన్యూ శాఖ నుంచి విద్యా శాఖకు బదిలీ చేయించారు. బుధవారం బస్తీవాసులు బంజారాహిల్స్ క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ విద్య అందించాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. త్వరలోనే పాఠశాల భవనం కోసం నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా చూస్తానని హామీ ఇచ్చారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


ఎల్ఎన్ నగర్‌లో కూరగాయలు కట్ చేస్తున్న మాగంటి అక్షర, దిశిర

# ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బంజారాహిల్స్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): అధికార పార్టీ కాంగ్రెస్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, దీనిని ఓట్ల రూపంలో మల్చుకొని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం సోమాజిగూడలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేసిన సేవా కార్యక్రమాలే పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ మహేష్‌యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అహ్మద్, అప్పు ఖాన్, మోహన్, మధుకర్ యాదవ్, నర్సింగ్‌గౌడ్, మారుతి, రాములు, కవిత, కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్ పాల్గొన్నారు.

### నాన్న ఆశయం కోసం కృషి : అక్షర, దిశిర

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ప్రజల మనసును చూరగొన్న తమ తండ్రి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆశయం కోసం కృషి చేస్తామని కుమార్తెలు మాగంటి అక్షర, దిశిర అన్నారు. లక్ష్మీనరసింహ నగర్‌లోని అమ్మవారి ఆలయంలో పూజలు, చర్చిలో ప్రార్థనలు చేసి నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకు తిరుగుతూ అందరినీ ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపీనాథ్ నిరంతరం బస్తీల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమే ఆలోచించే వారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నర్సింగ్‌దాస్, అమ్మాజీ, స్రవంతి, భాగ్యలక్ష్మి, సత్యనారాయణ, వేణుగోపాల్, నాగరాజు, సంతోష్, షబ్బీర్, వెంకటేష్, కనకయ్యగౌడ్ పాల్గొన్నారు.

# క్రీడల్లో స్పోర్ట్స్ సైన్స్ పాత్ర కీలకం : గోపీచంద్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఆధునిక క్రీడా రంగంలో స్పోర్ట్స్ సైన్స్ పాత్ర చాలా కీలకమైనదని జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. బుధవారం సెంటర్ ఫర్ సైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ (సీఎస్ఎస్‌హెచ్) సంస్థతో శ్రీనిధి డెక్కన్ ఫుట్‌బాల్ క్లబ్ ఎంఓయూ చేసుకున్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్రోణచార్య అవార్డు గ్రహీత గోపీచంద్ మాట్లాడుతూ క్రీడాకారుల నైపుణ్యాలపైనే కాకుండా వారి ఫిట్‌నెస్, ఆరోగ్యంపైన కూడా కెరీర్ ఆధారపడి ఉంటుందని చెప్పారు. క్రీడాకారులు గాయపడితే పద్ధతి ప్రకారం వారికి వైద్యం అందించడం చాలా ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో శ్రీనిధి ఫుట్‌బాల్ చీఫ్ ఆఫీసర్ ఫాబియో ఫెరీరా, సీఎస్ఎస్‌హెచ్ సీఈఓ నరేష్ పాల్గొన్నారు.

# అలుపెరగకుండా దేశాభివృద్ధికి మోదీ కృషి

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ చిత్రపటంలో భారతదేశాన్ని ఒక ఉన్నతమైన స్థాయిలో నిలిపేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని, దేశాభివృద్ధి కోసం ఆయన అలుపెరగకుండా కృషి చేస్తున్నారని మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ అన్నారు. బుధవారం మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎర్రగడ్డలోని ఆయుర్వేద ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గామ్ దురాగతానికి ఆపరేషన్ సింధూర్‌తో ప్రతీకారం తీర్చుకొని భారతదేశ ప్రజలందరూ గర్వపడేలా మోదీ కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మమతా కస్తూరి, సీఎంవోలు డాక్టర్ నిరంజని, డాక్టర్ రామ్మోహన్, సిస్టర్ లక్ష్మి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుంభాల గంగరాజు, వెంగళరావు నగర్ డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, నాయకులు బాలకృష్ణ, మోహన్, గణేశ్, ప్రతాప్, రాజు, అరవింద్, శ్రీహరి, నర్మద, నాగలక్ష్మి, రోజా, శభాజ్, వేణుగోపాల్ యాదవ్‌పాల్గొన్నారు.


మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయుర్వేద ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, బీజేపీ నాయకులు

## విలీనమా.. ఎన్నికలా తేల్చండి : ఎమ్మెల్యే



కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్

సికింద్రాబాద్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం, పరిపాలన సౌలభ్యం కోసం కంటోన్మెంట్ బోర్డును జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని, విలీనం ఆలస్యమైతే కనీసం ఎన్నికలన్నా నిర్వహించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు బుధవారం కంటోన్మెంట్ నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీగణేశ్ వినతిపత్రం సమర్పించారు. బోర్డుకు ఎన్నికలు నిర్వహించకపోవటంతో పరిపాలన మూలనపడిందని, ప్రజల సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని అన్నారు. వీటితోపాటు కంటోన్మెంట్ నియోజకవర్గంలో నివసిస్తున్న పేదప్రజల సొంతింటి కలను నెరవేర్చాలని, పేదప్రజలు నివసిస్తున్న భూములను బదలాయింపు చేసి ఆ భూములను ఫ్రీ హోల్డ్ చేయాలని, అలాగే కేంద్రం కంటోన్మెంట్ బోర్డుకు చెల్లించాల్సిన రూ.1000కోట్ల ఆర్మీ చార్జీలను విడుదల చేసి బోర్డుకు జవజీవాలందించాలని కోరారు.

## కంటోన్మెంట్‌లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

● జక్కుల మహేశ్వర్‌రెడ్డి

సికింద్రాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్‌లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వరరెడ్డి ఆరోపించారు. ఆయన పికెట్ పార్కు వద్ద మాట్లాడుతూ సుమారు నాలుగు లక్షల మందికి ప్రాతినిధ్యం వహించిన తమలాంటి నాయకులకు సైతం ఒక్క వినతిపత్రం అందిస్తామని చెప్పినా తనను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలవనివ్వకపోవటం అవమానకరమన్నారు.గతంలో కంటోన్మెంట్‌లో ఇలాంటి కార్యక్రమాలు జరిగిన సందర్భంలో బోర్డు మాజీ సభ్యులకు ఆహ్వానం అందించేవారని, ఈసారి తమను ఆహ్వానించకుండా అవమనపరిచారన్నారు. కేంద్రం వైఖరిని నిరసిస్తూ బోర్డు ఎన్నికలు నిర్వహించాలని, అలాగే కేంద్రం నుంచి రావాల్సిన రూ.1000కోట్ల సర్వీస్ చార్జీలు వచ్చేలా చూడాలని కోరుతూ వాజ్‌పేయి విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి తమను ఎందుకు ఆహ్వానించలేదని బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్‌తో పాటు ఇంజనీరింగ్ అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్ అనితా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబరు 2 వరకు ఉచిత వైద్య శిబిరాలు

అడ్డగుట్ట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి సూచించారు. ప్రధాని మోదీ 'స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్' కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో గైనిక్, జనరల్ మెడిసిన్, చిన్నపిల్లల వైద్యులతో ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణకు బస్తీ ప్రజలు ముందుకు వచ్చిన సేవల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : కార్పొరేటర్

చిలకలగూడ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో బుధవారం స్వస్థ్ నారీ శక్తి అభియాన్ పరివార్ పేరిట ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత మాట్లాడుతూ మహిళలు ఉద్యోగ నిర్వహణ, కుటుంబ పనులు నిర్వహిస్తూ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డాక్టర్లు కళావతి (గైనకాలజిస్ట్), కె.వి.పవన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రమం తప్పకుండా నడక, మితాహారంతో ఆరోగ్య పరిరక్షణకి చేపట్టాల్సిన చర్యలు సూచించారు.

## బంగారం వ్యాపారి ఇంటిలో ఐటీ సోదాలు

రాంగోపాల్‌పేట్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ జనరల్ బజార్‌లోని బంగారం వ్యాపారస్తుడు యోగేష్ ఇంటిపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు బుధవారం ఉదయం నుంచి సోదాలు చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా బంగారం వ్యాపారం నిర్వహిస్తూ అందుకు తగిన ఆదాయపు పన్ను కట్టడం లేదన్న సమాచారం మేరకు అధికారులు దాడులను నిర్వహించారు. ఈ సందర్భంగా అతడి ఇంట్లో పెద్దఎత్తున నగదు, బంగారం లభించిందని విశ్వసనీయ సమాచారం.



ట్రోఫీతో బొల్లారం జట్టు

## సాకర్ విజేత బొల్లారం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జయరావు స్మారక అంతర్ పాఠశాలల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో అండర్-14, 17 రెండు కేటగిరీల్లోనూ బొల్లారం ప్రభుత్వ పాఠశాల జట్లు విజయం సాధించాయి. బుధవారం బొల్లారం ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన అండర్-14 ఫైనల్‌లో బొల్లారం జట్టు 2-0తో త్రిశూల్ పార్క్ స్కూల్ జట్టును చిత్తు చేసింది. అండర్-17లో బొల్లారం జట్టు 4-0తో బర్టన్ ప్రభుత్వ పాఠశాల జట్టును ఓడించింది. రిటైర్డ్ ఐఆర్‌ఎస్ అధికారి విజయ్, భారత ఫుట్‌బాల్ జట్టు మాజీ కోచ్ విక్టర్ అమల్‌రాజ్, విజేతలకు పతకాలు, ఫుట్‌బాల్స్ ప్రదానం చేశారు.

## వైభవంగా ప్రజా పాలన దినోత్సవం



జబ్బార్ కాంప్లెక్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసిన డాక్టర్.కోట నీలిమ, కాంగ్రెస్ నాయకులు

పద్మారావునగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్.కోట నీలిమ బన్సీలాల్‌పేట్ డివిజన్ జబ్బార్ కాంప్లెక్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.



ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఆస్పత్రి ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ శేషాద్రిలు పాల్గొన్నారు. - అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గాంధీ మెడికల్ కాలేజీ ముందు జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరతో పాటు వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



మధురానగర్‌కాలనీలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న బీజేపీ నాయకులు



పారిశుధ్య కార్మికురాలిని సత్కరించి, నిత్యావసరాలు అందిస్తున్న బీజేపీ నాయకులు

బౌద్ధనగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌కాలనీలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహించారు. బీజేపీ నాయకురాలు మేకల కీర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రాజుసాగర్, నాయకులు హన్మంతు, ఈశ్వరయ్య డాక్టర్ సంజీవరెడ్డి, రామచందర్, ఎల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.

**పద్మారావునగర్‌లో..**

బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి చాచానెహ్రూనగర్‌లో బుధవారం



బోయినపల్లి కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జంపన ప్రతాప్



కార్యక్రమానికి హాజరైన బీజేపీ నాయకులతో పారిశుధ్య కార్మికులు

విమోచన దినోత్సవం, విశ్వకర్మ జయంతి, ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ టీ.రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో వైసురేష్, టీవీఎన్.రాజేష్, శీలం శివకుమార్, బందం కిరణ్‌కుమార్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, పలువురు పారిశుధ్యం కార్మికులను సత్కరించి, నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రామంచ మహేశ్, కె.కృష్ణ, ఎస్.రాజు, వై.శ్రీనివాస్, ఏ.శ్రీనివాస్, ఈ.శ్రీనివాస్, సత్యనారాయణ, డి.లక్ష్మి, ఆండాలు పాల్గొన్నారు.

**బోయినపల్లిలో..**

విమోచన దినోత్సవ వేడుకలు బుధవారం బోయినపల్లిలోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## మహిళల ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలం : కార్పొరేటర్ కుర్మ హేమలత

పద్మారావునగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని బన్సీలాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత అన్నారు. 8వ జాతీయ పోషణ మాసం ప్రారంభం, ప్రధాని మాతృవందన పథకంలో భాగంగా ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి బోయగూడ ఐడీహెచ్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(గాంధీ)లో డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత ప్రారంభించారు. ఈ కార్యక్రమం సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మహిళలు, పిల్లలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కేంద్ర ఆరోగ్య అధికారిణి డాక్టర్.ప్రశాంతి కార్యక్రమ వివరాలు తెలియజేస్తూ స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య. సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తారని తెలిపారు.



ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కుర్మ హేమలత

పద్మారావునగర్‌లోని అనుశ్రీ ఆస్పత్రికి చెందిన ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్.పద్మజ కేంద్రంలో గర్భిణీలను, మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఇన్‌ఫర్టిలిటీ సమస్యలపై సూచనలు సలహాలను అందించారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే తలసాని

రాంగోపాల్‌పేట్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీమంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని అధికారులను ఆదేశించారు. బుధవారం రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని రాణిగంజ్‌లోని కస్తూర్బానగర్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా రోడ్డుపై చెత్తను తరబడి తరలించడం లేదని, విద్యుత్ ఇనుప స్తంభాలను తొలగించి సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరగా ఆయన వెంటనే ఆయా శాఖల అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ అతెల్లి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జీహెచ్‌ఎంసీ ఈఈ సుబ్రహ్మణ్యం, జలమండలి డీజీఎం ఆశిష్,



అధికారులకు ఆదేశాలిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

శానిటేషన్ డీఈ వెంకటేష్, హార్టికల్చర్ అధికారి రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ శివరాం, స్ట్రీట్ లైట్ ఏఈ వెంకట్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ యాదవ్, అరుణ్ భట్, రాంమోహన్ యాదవ్, జనార్ధన్, చంద్ర ప్రకాష్, బస్తీవాసులు వెంకట్, మల్లేష్, రఘు, భరత్, గౌరా, మంజుల తదితరులు ఉన్నారు.



విశ్వకర్మ భగవానుని చిత్రపటం వద్ద పూజలు నిర్వహిస్తున్న విశ్వకర్మీయులు



విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న విశ్వకర్మీయులు

## ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

రాంగోపాల్‌పేట్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘ భవనంలో బుధవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం సందర్భంగా ఉదయం ధ్వజారోహణం, జ్యోతి ప్రజ్వలన, శ్రీ మహాగణపతి పూజ, విశ్వకర్మ భగవానుని యజ్ఞం, ఊరేగింపు, మహానైవేద్యం, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని ఒక గ్రాము బంగారంతో కూడిన 5 కిలోల లడ్డూ వేలం నిర్వహించగా కన్నోజు భరత్ చారి 37 వేల నూట పదహారు రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గోపాలపురం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరాచారిలు మాట్లాడుతూ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని సంఘం సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ మహోత్సవంలో స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర, సంఘ ఉపాధ్యక్షుడు కటకం చక్రపాణి, కోశాధికారి బోనాల శ్రీనివాస్, సంఘ పెద్దలైన హైకోర్టు న్యాయవాది పలాసగిరి కృష్ణ, వ్యాపారవేత్త బుధారం సుధాకర్ చారి, అడ్వకేట్ రాగి విక్రమ్, కార్యవర్గ సభ్యులు, కుల పెద్దలు, సంఘ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



వారాసిగూడలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవిప్రసాద్‌గౌడ్

## ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

బౌద్ధనగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు బుధవారం వారాసిగూడ చౌరస్తాలో ఘనంగా జరిగాయి. న్యూ ఎంజీఎం అధినేత, బీజేపీ యువ నాయకుడు హాజీపాషా ప్రత్యేకంగా 25 కిలోల కేకును తయారు చేయించారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు కోట్ల నిరంజన్‌రెడ్డి, శ్రీకాంత్‌లు కేకును కట్ చేసి హాజీపాషాకు తినిపించారు. మోదీ దేశంలోని అన్నిరంగాలను అభివృద్ధిచేయటంతో పాటు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.

**వారాసిగూడలో..**

బీజేపీ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు పి.సాయిప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం వారాసిగూడ, అంబర్‌నగర్‌బస్తీలో నిర్వహించిన ప్రధాని మోదీ జన్మదిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ పి.స్వరూపగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేకును కట్‌చేసి పిల్లలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్, నాయకులు దత్తు, ప్రమోద్, నాగరాజుకుమార్, సుధాకర్, జయంత్, వెంకటేశ్, అగుళ్ల శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి : ఈటల



జాతీయ మేధో వికలాంగుల సాధికారత సంస్థలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, బానుక నర్మద తదితరులు

బోయినపల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ బోయినపల్లి మనోవికాస్‌నగర్‌లోని జాతీయ మేధో వికలాంగుల సాధికారత సంస్థలో బుధవారం సంస్థ డైరెక్టర్ రామ్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా, గౌరవ అతిథిగా కంటోన్మెంట్ సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద హాజరయ్యారు. దివ్యాంగులు సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. వారు సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి ప్రధాని మోదీ సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, బీజేపీ నాయకులు, సంస్థ ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భానుక నర్మదకు చేదు అనుభవం

● పాస్ ఉన్నా పరేడ్ మైదానం చుట్టూ ప్రదక్షిణ



కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదకు వీవీఐపీ పాస్ ఉన్నా లోపలికి పంపించని తిరుమలగిరి ఏసీపీ రమేష్

అడ్డగుట్ట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో తెలంగాణ విమోచన దినోత్సవానికి హాజరయ్యేందుకు వచ్చిన ఆమె వీవీఐపీ పాస్ చేతిలో పట్టుకుని మైదానం చుట్టూ ప్రదక్షిణ చేశారు. చివరిగా ఆమె ప్రధాన ముఖద్వారం వద్దకు రాగానే తిరుమలగిరి ఏసీపీ రమేష్ తారసపడి మేడం ఇక్కడి నుంచి లోపలికి వెళ్లడానికి కుదరదని చెప్పారు. దీంతో ఆమె నిరుత్సాహానికి గురై రోడ్డుపై నిలబడి ఉండగా చివరికి ఏసీపీ పక్కనే ఉన్న మరో అడ్డదారి నుంచి లోపలికి పంపించడంతో ఆమె ఊపిరి పీల్చుకున్నారు. ఈ వేడుకలకు వీవీఐపీ పాస్‌లు చెల్లకపోవడంతో చాలా మంది అభిమానులు ఇబ్బందులు పడ్డారు.



## ఇన్‌స్పెక్టర్‌కు వీడ్కోలు

మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురామ్ బదిలీపై వెళుతున్న సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలుకుతున్న మహంకాళి ఏసీపీ సైదయ్య, పోలీస్ స్టేషన్ ఎసైలు ఇతర సిబ్బంది. - రాంగోపాల్‌పేట్, ఆంధ్రజ్యోతి



## స్వస్థ్ నారీ శక్తి పరివార్‌లో పాల్గొన్న కార్పొరేటర్

స్వస్థ్ నారీ శక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా మినిస్టర్ రోడ్డులోని పాల్‌దాస్ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర. - రాంగోపాల్‌పేట్, ఆంధ్రజ్యోతి

# పార్శీగుట్ట చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా

● తెలియని దినేష్ ఆచూకీ ● జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారుల నిర్లక్ష్యం

బౌద్ధనగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): వినోబా నగర్ నాలాలో నాలుగు రోజుల క్రితం కొట్టుకుపోయిన దినేష్ మృతదేహం ఇప్పటికి వరకు లభించకపోవటంపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారుల నిర్లక్ష్యముందని దినేష్ కుటుంబ సభ్యులు, మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం పార్శీగుట్ట చౌరస్తాలో దినేష్ కుటుంబ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నాను నిర్వహించారు. సుమారు నాలుగుగంటల పాటు రోడ్డుపై బైఠాయించి జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఘటన స్థలానికి వారాసిగూడ, ముషీరాబాద్ పోలీసులు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డప్పు మల్లికార్జున్ మాదిగ, దినేష్ కుటుంబసభ్యులు మాట్లాడుతూ ఆదివారం రాత్రి



దినేష్ కుటుంబ సభ్యులతో కలిసి పార్శీగుట్టలో ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కురిసిన భారీవర్షంతో ముషీరాబాద్ వినోబానగర్‌లో దినేష్(సన్నీ) నాలాలో కొట్టుకుపోయాడని, అతని ఆచూకీ కనుగొనడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. నగర్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ తక్షణమే స్పందించి దినేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని, వారి కుటుంబానికి ఏమైనా హాని జరిగితే మేయర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేసింది. ఘటన స్థలానికి చేరుకున్న జీహెచ్‌ఎంసీ ముషీరాబాద్ సర్కిల్ ఉప కమిషనర్ రామానుజుల రెడ్డి దినేష్ కుటుంబసభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులతో మాట్లాడారు. దినేష్ కుటుంబసభ్యులకు అండగా ఉంటామని, ఆచూకీని తెలుసుకుంటామని హామీ ఇవ్వటంతో వారు ధర్నాను విరమించారు ఈ కార్యక్రమంలో నాయకులు డి.శివప్రసాద్, రుద్ర, గసగంటి విజయ, తుమ్మల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి సికింద్రాబాద్ ఆగమాగం



అంబేడ్కర్‌నగర్ బస్తీలో ఇంట్లోకి చేరిన వర్షం నీరు, పాడైపోయిన టీవీ

అడ్డగుట్ట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రాత్రి ఒక్కసారిగా మూడు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న ప్రాంతాలు వర్షంనీటితో మునిగిపోయాయి. రెజిమెంటల్‌బజారుతో పాటు సంగీత్ చౌరస్తా, హరిహరికళాభవన్, మారేడుపల్లి ప్రాంతాల్లో రోడ్లు స్థంబించి పోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అడ్డగుట్ట డివిజన్ ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీ సగం మునిగిపోయింది. బస్తీలోని రాములవారి ఆలయం వరకు నీళ్లు నిండిపోవడంతో ఎవరు కూడా బయటికి రాలేకపోయారు.



సికింద్రాబాద్‌లో భారీ వర్షం కారణంగా నిలిచిన నీరు



వర్షం నీళ్లతో మునిగిపోయిన రెజిమెంటల్ బజారు బస్తీ



లాలాగూడ రైల్వే స్టేషన్ వద్ద ఆర్‌యూబీలో చేరిన నీళ్ల ప్రమాదంలో ఉన్న ఇద్దరు మహిళలు

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT L.B. RAJENDRA NAGAR**
**O.S.NO. 250 OF 2025**

Between:
Dara Dayamani, W/o Dara Rama Swamy, ...Petitioner/Plaintiff
AND
G. Koteshwar Rao, S/o Sri G Rangaiah and others ...Respondents/Defendants

Notice to,
Dara Dayamani. W/o. RamaSwamy. Aged: not known to the Plaintiff, Occ: Not known.R/o. 12-8-264/1/D. Allugadda Bai. Secunderabad - 500 061. (Defendant No.2 impersonated the Plaintiff)

Please take notice that the above-named Petitioner/Plaintiff had filed the above captioned Suit vide OS. No. 250 of 2025 before the Hon'ble Principal Senior Civil Judge Ranga Reddy At Rajendra Nagar, for Declaration of Title and Consequential Relief of Recovery of Possession: To Declare the General Power of Attorney bearing Doc No. 7366 of 2014 Dated 06.11.2014 and Sale Deed bearing Doc No. 354 of 2015 Dated 19.01.2015 and Sale Deed bearing Doc No. 1540 of 2015 Dated 23.02.2015 and Sale Deed bearing Doc. No. 3219 of 2015 Dated 23.04.2015 as Null and Void and not binding on the Plaintiff along with I.A.No. 1175 of 2019 seeking a relief not to alienate the Petition Schedule Property and also I.A.No.1176 of 2019 seeking a relief not to change the nature of the Petition Schedule Property before the Hon'ble Principal Senior Civil Judge, Ranga Reddy District At Rajendra Nagar, against you Respondent/Defendant No. 2 in the following Schedule property:

**Suit Schedule "A" Property**- All that open plot No. 166 in Sy. No. 39/A, 39/AA and 44/A admeasuring 250 Sq. Yds, situated at Happy Homes Township Phase II, Upperpally, Upperpally Village, Rajendranagar Mandal, Ranga Reddy District and bounded by, **North**: 30' wide road, **South:** Plot No. 167 & 168, **East**: 40' Wide Road, **West:** Plot No. 165

**Suit Schedule "B" Property**- All that open plot No. 166 in Sy. No. 39/A, 39/AA and 44/A admeasuring 100 Sq. Yds, situated at Happy Homes Township Phase II, Upperpally, Upperpally Village, Rajendranagar Mandal, Ranga Reddy District and bounded by, Portion of plot No. 166, **South:** Plot No. 167 & 168, **East:** 40' Wide Road, West: Plot No. 165

**Suit Schedule "C"** Property- All that open plot No. 166 in Sy. No. 39/A, 39/AA and 44/A admeasuring 150 Sq. Yds, situated at Happy Homes Township Phase II, Upperpally, Upperpally Village, Rajendranagar Mandal, Ranga Reddy District and bounded by, **North:** 30' wide road, **South:** Plot No. 166/part, **East:** 40' Wide Road, **West:** Plot No. 165

The Hon'ble Court has adjourned the above said matter to 07.10.2025 for your appearance. Please be present before the above-named court on 07.10.2025 at 10.30 AM either in person or through your advocate, failing which the matter shall be decided in your absence and based upon merits.

(BY ORDER OF COURT)
**M. MURTHY MAAN, ADVOCATE**